TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 123 | గురువారం, డిసెంబర్ 26, 2024 | పేజీలు : 5 | వెల :4/-

# ఆయన ఆదేశాలతోనే నిధుల మళ్లింపు

## సీనియర్ ఐఏఎస్ దానకిశోర్ వాంగ్మూలం!

## ఫార్ములా-ఈ రేసు కేసులో కీలక పరిణామం

- నాలుగు గంటల పాటు ప్రశ్నించిన ఏసీబీ
- పలు అంశాలకు సంబంధించి ఆధారాల సేకరణ
- అరెస్టు వద్దంటూ ప్రభుత్వానికి అర్వింద్ వినతులు
- అప్రూవర్‌గా మార్చుకునే యోచనలో ఏసీబీ
- ఆయన విచారణ తర్వాత కేటీఆర్‌కు నోటీసులు
- కోర్టు తదుపరి ఉత్తర్వుల అనంతరమే?



**ఫార్ములా-ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాతపూర్వక ఫిర్యాదు ఇచ్చిన ఐఏఎస్ అధికారి దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు.**

హైదరాబాద్: ఫార్ములా–ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాతపూర్వక ఫిర్యాదు ఇచ్చిన ఐఏఎస్ అధికారి దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఏసీబీకి చెందిన సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) బృందం దానకిశోర్ నుంచి కీలక ఆధారాలు సేకరించింది.

2లో



## మెదక్ చర్చితో నాకు

# విడదీయరాని అనుబంధం

- ప్రభువు ఆశీస్సులతోనే ప్రజా ప్రభుత్వం
- క్రైస్తవ మిషనరీల స్ఫూర్తితో పేదలకు విద్య, వైద్యం
- గతంలో పీసీసీ అధ్యక్షుడిగా వచ్చినప్పుడే..
- ముఖ్యమంత్రి హోదాలో మళ్లీ వస్తానని మొక్కుకున్నా
- సంక్షేమంలో దళిత, గిరిజన క్రైస్తవులకు ప్రాధాన్యం
- మెదక్ చర్చిలో క్రిస్మస్ సంబరాల్లో సీఎం రేవంత్
- ఏడుపాయల వనదుర్గమాత సన్నిధిలో పూజలు

# రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల సాయం

## ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుకు చెక్కుల అందజేత.. మెరుగు పడుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం

- వెంటిలేటర్, ఆక్సిజన్ లేకుండా శ్వాస
- నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో
- సమావేశం కానున్న సినీ ప్రముఖులు
- చిరంజీవి, అల్లు అరవింద్, నాగవంశీ,
- సురేశ్‌బాబు తదితరులు పాల్గొనే అవకాశం!
- సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించే చాన్స్



హైదరాబాద్, డిసెంబరు 25 : పుష్ప–2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి ఆ చిత్ర యూనిట్ రూ.2 కోట్ల సాయం అందజేసింది. చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్ రూ.కోటి, నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ రూ.50 లక్షలతోపాటు ఆ సినిమా దర్శకుడు సుకుమార్ మరో రూ.50 లక్షలు ఇచ్చారు. ఈ మేరకు అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్, సుకుమార్ తరఫున ఆయన కుటుంబ సభ్యులు సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు అందజేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి సికింద్రాబాద్‌లోని

2లో

## క్లీన్.. గ్రీన్ ఎనర్జీ పాలసీపై 3న వాటాదారులతో భేటీ

### 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి: భట్టి



హైదరాబాద్, డిసెంబరు 25 : తెలంగాణ క్లీన్.. గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2024పై జనవరి 3వ తేదీన వాటాదారులతో భేటీ నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన చెప్పారు. దీనిపై చర్చించడానికి వీలుగా వాటాదారులతో భేటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని అన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల వల్ల రానున్న ఏళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనున్న నేపథ్యంలో.. పర్యావరణానికి మేలు చేసే ఇంధన వినియోగాన్ని పెంచేలా క్లీన్.. గ్రీన్ ఎనర్జీ పాలసీకి తుదిరూపు ఇవ్వనున్నామని తెలిపారు. జనవరి 3న జరిగే సమావేశంలో విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని భట్టి వెల్లడించారు.

## జీవితాంతం అంబేడ్కర్‌ను అవమానించారు

### కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజం

### బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి ఉత్సవం

హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను జీవితాంతం అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

2లో






## అంబేడ్కర్ కృషిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

- జల సంరక్షణ ప్రాధాన్యతను సైతం పక్కనపెట్టాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం
- మధ్యప్రదేశ్‌లో కెన్-బెత్వా
- అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన
- వాజ్‌పేయి స్మారక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

## సాగు రైతుకే 'భరోసా'!

- రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ మార్గదర్శకాలు సిద్ధం
- పెట్టుబడి సాయం కోసం ఏడు ఎకరాల సీలింగ్ విధించే అవకాశం
- ఎన్ఆర్ఎస్‌సీ సహకారంతో సాగు భూముల శాటిలైట్ సర్వే
- ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పెట్టుబడి సాయం కట్?
- ఈ నెల 30న జరిగే కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపే చాన్స్.. సంక్రాంతి నుంచి అమలు



హైదరాబాద్: రాష్ట్రంలో సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు సాగు చేసిన భూమిని శాస్త్రీయ పద్ధతిలో లెక్కగట్టి తదనుగుణంగా 'రైతు భరోసా' మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.

2లో



## సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖుల భేటీపై దిల్ రాజు ప్రకటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిసెంబర్ 26న చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులతో పాటు కలవబోతున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజన పరామర్శించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత చిత్రపరిశ్రమలో తీవ్ర అలజడి నెలకొంది. అయితే, సంక్రాంతికి భారీ బడ్జెట్ సినిమాలు వస్తున్న నేపథ్యంలో సీఎంతో చిత్ర పరిశ్రమ ప్రముఖులు కలవనున్నారు. సంధ్య థియేటర్ ఘటనతో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచడం వంటివి ఉండవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు ఇదే అంశం గురించి ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు గురువారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు తాను కూడా కలవనున్నట్లు దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా.. ఇండస్ట్రీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంక్రాంతి రేసులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ సినిమాలు ఉన్నాయి.

## అంబేడ్కర్ కృషిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

ఖజురహో: దేశంలో జల వనరుల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. 21వ శతాబ్దంలో తగినన్ని జల వనరులతోపాటు వాటి నిర్వహణలో మెరుగ్గా ఉన్న దేశాలే ప్రగతి పథంలో ముందుకు సాగుతాయని స్పష్టంచేశారు. 21వ శతాబ్దంలో నీటి సంరక్షణే అతిపెద్ద సవాలు అని తేల్చిచెప్పారు. బుధవారం మధ్యప్రదేశ్‌లో కెన్%-%బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఖజురహోలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. మన దేశంలో జల వనరుల బలోపేతానికి, నిర్వహణకు, డ్యామ్‌ల నిర్మాణానికి అంబేడ్కర్ దార్శనికత, దూరదృష్టి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) ఏర్పాటు వెనుక అంబేడ్కర్ కృషి ఉందన్నారు. అతిపెద్ద నదీ లోయ ప్రాజెక్టుల అభివృద్ధికి ఎంతగానో శ్రమించారని పేర్కొన్నారు. జల సంరక్షకుడు అంబేడ్కర్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. జల సంరక్షణ ప్రాధాన్యతను సైతం పక్కనపెట్టాయని విమర్శించారు. ఈ సందర్భంగా దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ప్రత్యేక స్మారక పోస్టల్ స్టాంప్, రూ.100 నాణాన్ని మోదీ విడుదల చేశారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 1,153 అటల్ గ్రామ్ సేవా సదనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.437 కోట్లతో ఈ సదనాలు నిర్మిస్తారు. నేడు సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. నదుల అనుసంధానంలో భాగంగా దౌధన్ సాగునీటి ప్రాజెక్టుకు సైతం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కెన్%-%బెత్వా నదుల నీటిని నింపిన రెండు కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. రెండు నదుల అనుసంధాన ప్రాజెక్టు నమూనా(మోడల్)లో మోదీ ఈ నీటిని ధారగా పోశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని లాంఛనంగా ఆరంభించారు.




## జీవితాంతం అంబేడ్కర్‌ను అవమానించారు

ఆయనకు భారతరత్న ఇవ్వకపోగా, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కనీసం చిత్రపటం కూడా ఏర్పాటు చేయకపోవడం చూస్తే కాంగ్రెస్‌కు అంబేడ్కర్ పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇందిరాగాంధీ సహా ఎంతోమందికి భారతరత్న ఇచ్చినా.. కాంగ్రెస్ అంబేడ్కర్‌కు ఇవ్వలేకపోయిందన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్‌ను రెండుసార్లు ఎన్నికల్లో కాంగ్రెస్ కావాలనే ఓడించిందని ఆరోపించారు. ఎన్డీయే హయాంలోనే అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చామని గుర్తుచేశారు. ఏడాదిపాటు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వాజ్‌పేయి జీవితం దేశానికి ఆదర్శమని, ఆయన ప్రసంగం వినడానికి దేశం నలుమూలల నుంచి వేలాదిమంది వచ్చేవారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ 70 ఎంఎం సినిమా చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వాజ్‌పేయి అందరికీ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశభక్తి, అభివృద్ధి, చతుర్భుజి పేరిట జాతీయ రహదారుల నిర్మాణంతో దేశాన్ని ఒక ప్రాంతంతో మరో ప్రాంతాన్ని అనుసంధానించామన్నారు. అన్ని పార్టీల్లోనూ ఆయనను అభిమానించే నేతలు ఉన్నారని చెప్పారు.

# మెదక్ చర్చితో నాకు విడదీయరాని అనుబంధం



సంగారెడ్డి, డిసెంబరు 25 : "నేను పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే మెదక్ చర్చికి వచ్చాను. మళ్లీ సీఎం హోదాలో ఇక్కడకు వచ్చేలా ఆశీర్వదించాలని ఆనాడు ప్రభువును మొక్కుకున్నాను. ఆ ప్రభువు ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. అందుకే మాట తప్పకుండా మళ్లీ మెదక్ చర్చికి వచ్చాను" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మెదక్ చర్చి నూరేళ్ల వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ దిక్కూ లేనివారికి ప్రభువే దిక్కు అన్నట్లుగా క్రైస్తవ మిషనరీలు సేవాభావాన్ని చాటుతున్నాయని గుర్తుచేశారు. ఈ సేవల స్ఫూర్తితోనే రాష్ట్రంలో పేదవారికి విద్య, వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గురుకులాల బలోపేతం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలేనని అన్నారు. దళిత, గిరిజన క్రైస్తవులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, పంట బోనస్, రూ.21 వేల కోట్ల రుణమాఫీలోనూ ఈ వర్గాలకే అధికంగా లబ్ధి చేకూరిందని తెలిపారు. కాగా, వందేళ్ల కిందట ఈ ప్రాంత ప్రజలు కరువు, కాటకాలతో ఇబ్బందిపడుతూ తినడానికి తిండి కూడా లేని సమయాన చర్చి నిర్మాణం జరిగిందన్నారు. మెదక్ చర్చి నిర్మాణంలో పాల్గొన్న ప్రజలకు ప్రతిరోజూ భోజనం పెడుతూ పదేళ్లపాటు శ్రమించి అద్భుతమైన కట్టడాన్ని ఆవిష్కరించారని కొనియాడారు. పనికి ఆహార పథకం, ఉపాధి హామీ పథకాలకు ఈ చర్చి నిర్మాణ విధానమే బీజం వేసిందన్నారు. ఇలాంటి గొప్ప దేవాలయం దేశంలో ఉండడం మన తెలంగాణకే గర్వకారణమని ప్రశంసించారు. చర్చి అభివృద్ధికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడిచేలా ప్రభువు, భక్తుల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలోనూ తాము చిత్తశుద్ధితో ఉన్నామన్నారు.

**వనదుర్గ అమ్మవారి సన్నిధిలో రేవంత్..**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వన దుర్గ అమ్మవారి సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయానికి వచ్చిన తొలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కావడం గమనార్హం. కాగా, ప్రభుత్వం తరఫున అమ్మవారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. ఆయన వెంట టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# సాగు రైతుకే 'భరోసా'!

రైతులు భూమిని సాగు చేశారో లేదో తెలుసుకునేందుకు ప్రతి సీజన్‌లో శాటిలైట్ సర్వే చేయాలని కూడా నిర్ణయించింది. ఇందుకోసం నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సహకారాన్ని తీసుకోనుంది. అదే సమయంలో సహాయ వ్యవసాయ అధికారుల (ఏఏఓలు)తో క్షేత్రస్థాయిలో పంటల లెక్కలు సేకరించనుంది. ఎన్ఆర్ఎస్‌సీ సాంతికేతిక పరిజ్ఞానంతో ఏ రైతు ఎంత భూమిలో ఏ పంట సాగు చేశాడనే వివరాలను తీసుకుని.. ఏఏఓలు ఇచ్చే నివేదికలతో సరిపోల్చుకొని రైతు భరోసాను జమ చేయాలనే అభిప్రాయంతో ఉన్నట్టు తెలిసింది. తద్వారా సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం అందించడంతోపాటు రైతులను వ్యవసాయం దిశగా ప్రోత్సహించినట్టు అవుతుందని భావిస్తున్నట్టు సమాచారం. దీని ప్రకారం రైతులకు ఖరీఫ్ (వానకాలం)లో వచ్చే పెట్టుబడి సాయానికి, రబీ (యాసంగి)లో అందే సాయానికి మధ్య కూడా తేడా ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో రబీలో సాగు విస్తీర్ణం తక్కువగా ఉంటుండటమే దీనికి కారణం. రైతులకు ఆరేళ్లుగా అందుతున్న పెట్టుబడి సాయం 'రైతుబంధు' స్థానంలో... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న 'రైతు భరోసా' పథకానికి మార్గదర్శకాల రూపకల్పన దాదాపు పూర్తయింది. కొత్త సంవత్సరంలో సంక్రాంతి నుంచి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్టు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల శాసనసభలో ప్రకటించారు కూడా. ఈ నెల 30న జరిగే మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 'రైతు భరోసా' అమలులో ప్రభుత్వం అనుసరించనున్న విధివిధానాలపై చర్చ జరుగుతోంది.

**ఏడెకరాల సీలింగ్?**

ఇక ఒక రైతుకు గరిష్టంగా ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా పెట్టుబడి సాయం ఇవ్వాలనే విషయంలో మంత్రివర్గ సమావేశంలో స్పష్టత రానుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి సాయం అందుతున్న నేపథ్యంలో... రాష్ట్ర పథకంలోనూ భూమికి సీలింగ్ విధించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసినట్లు సమాచారం. పదెకరాలలోపు భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని తొలుత అభిప్రాయం వ్యక్తమైనా.. మధ్యే మార్గంగా ఏడెకరాల సీలింగ్‌ను అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. పీఎం కిసాన్ పథకంలో ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుకు పెట్టుబడి సాయం అందదు. రాష్ట్ర ప్రభుత్వం అలా కాకుండా ఎంత భూమి ఉన్నా గరిష్టంగా ఏడెకరాలకు రైతు భరోసా సాయం అందించాలని భావిస్తున్నట్టు సమాచారం. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కుటుంబం యూనిట్‌గా తీసుకున్నారు. రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరించి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని.. ఒక కుటుంబం మొత్తానికి కలిపి రూ. 2లక్షల రుణమాఫీ చేసింది. ఇప్పుడు రైతు భరోసాకు కూడా కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. అంటే ఒక కుటుంబంలో ఎంత మంది పేర్ల మీద ఎంత భూమి ఉన్నప్పటికీ... ఆ కుటుంబం మొత్తానికి కలిపి ఏడెకరాలకే ప్రభుత్వ సాయం అందేలా విధి విధానాలు రూపొందించినట్టు తెలిసింది. ఇక గత ఐదేళ్లలో వరుసగా రెండేళ్లపాటు ఆదాయ పన్ను చెల్లించినవారు కుటుంబంలో ఒక్కరున్నా కూడా.. ఆ కుటుంబానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వర్తించదు. ఈ విధానాన్ని రైతు భరోసాకు కూడా వర్తింపజేస్తే పెద్ద సంఖ్యలో అర్హులు తగ్గిపోయే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఆయన ఆదేశాలతోనే నిధుల మళ్లింపు

రేసుకు సంబంధించి నాటి ప్రభుత్వానికి, బ్రిటన్‌కు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు మధ్య జరిగిన ఒప్పందాలు, ఇన్‌వాయిసలు, 2023 సెప్టెంబరు 27న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్ నాటి మంత్రి కేటీఆర్‌కు పంపిన ఫైల్ ప్రతులను ఏసీబీ అధికారులు తీసుకున్నారు. దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్న ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలనూ సేకరించారు. మంగళవారం సాయంత్రం దాదాపు నాలుగు గ ంటల పాటు దానకిశోర్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం తమకు అందుబాటులో ఉన్న ఫైళ్ల ప్రకారం నిధుల మళ్లింపు అంతా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. దీనికి కర్త, కర్మ, క్రియ అంతా నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆరేనని దానకిషోర్ స్పష్టం చేసినట్లు సమాచారం. నోట్ ఫైల్ తర్వాత ఒప్పందం జరగడానికి నెలపైగానే సమయం పడితే, అంతకుముందే నిధులు విడుదల చేయడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘనేనని, అనుమానాస్పద వ్యవహారమని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఎఫ్ఈవోకు, పురపాలక శాఖకు మధ్య గత ఏడాది అక్టోబరు 30న ఒప్పందం జరగ్గా.. అక్టోబరు3, 11వ తేదీల్లోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి రూ.46 కోట్లను ఎఫ్ఈవోకు పంపడంపై ఏసీబీ అధికారులు స్పష్టత తీసుకున్నట్లు సమాచారం.

**సీఎసను పరిగణనలోకి తీసుకోకుండానే..**

ఏ శాఖకు సంబంధించి అయినా నాన్ బడ్జెట్ నిధులు వాడాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచారం ఇచ్చి ఫైళ్లను ఆర్థిక శాఖకు పంపాల్సి ఉంటుందని, సీఎం లేదా సంబంధిత మంత్రి ఆమోదిస్తేనే ఇది సాధ్యం అవుతుందని, కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నిధులను పంపానని అర్వింద్‌కుమార్ అంగీకరించిన విషయాన్ని దానకిశోర్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అర్వింద్‌కుమార్ అప్పట్లో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉండడంతో సీఎసని కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఫైళ్లను నడిపించారని తెలుస్తోంది. గత ఏడాది జనవరిలో శాంతికుమారి సీఎసగా నియమితులైనప్పటికీ పురపాలకశాఖ ఫైళ్లు ఆమె వద్దకు రాకుండానే పరుగులు తీసేవని సమాచారం. ఈ క్రమంలో అర్వింద్‌కుమార్‌ను విచారించిన తర్వాతే కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఒకటిరెండు రోజుల్లో అర్వింద్‌కుమార్‌కు నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే హైకోర్టు కేటీఆర్‌కు ఇచ్చిన గడువు ఈ నెల 30నముగుస్తుండడంతో ఆ తర్వాతే నోటీసులకు వెళ్లాలా? అని కూడా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ కేసు నుంచి తనను బయటపడేయాలని, అరెస్టు వరకు వెళ్లకుండా చూడాలని అర్వింద్‌కుమార్ ప్రభుత్వానికి సందేశాలు పంపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను అప్రూవర్‌గా మార్చుకొని దర్యాప్తులో ముందుకు వెళ్లే యోచన కూడా చేస్తున్నట్లు సమాచారం.

## రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల సాయం

కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను బుధవారం దిల్ రాజుతో కలిసి అల్లు అరవింద్ మరోసారి పరామర్శించారు శ్రీతేజ్ ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద అల్లు అరవింద్ మాట్లాడుతూ.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, అతని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు వైద్యులు చెప్పారని తెలిపారు. శ్రీతేజ్ శరీరంలో పూర్తి స్థాయిలో కదలికలు వచ్చాయని చెప్పారన్నారు. అతని ఆరోగ్యం పూర్తిస్థాయిలో మెరుగు పడేంతవరకు అన్నిరకాల వైద్య చికిత్సలు అందించడానికి తమవైపు నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుని మనందరితో కలిసి తిరుగుతాడని ఆశిస్తున్నట్లు చెప్పారు. వారి కుటుంబానికి చేయదలచుకున్న ఆర్థిక సాయానికి సంబంధించి ప్రభుత్వ ప్రతినిధిగా దిల్ రాజుకు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, వెంటిలేటర్, ఆక్సిజన్ లేకుండా 72 గంటలుగా శ్వాస తీసుకోగలుగుతున్నాడని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. అతని కుటుంబానికి అల్లు అర్జున్, నిర్మాతలు, దర్శకుడి తరఫున రూ.2 కోట్ల సాయం అందజేశామన్నారు. గురువారం సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. కాగా, ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో నిర్వహించనున్న ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు ఒకరిద్దరు ఇతర మంత్రులు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, హోంశాఖ అధికారులు కూడా పాల్గొననున్నారు. సినీ పరిశ్రమ నుంచి నటుడు చిరంజీవితోపాటు నిర్మాతలు నాగవంశీ, అల్లు అరవింద్, సురేషబాబు మరికొంత మంది నిర్మాతలు, దర్శకులు పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించనున్నారు.

**శ్రీతేజ్‌ను పరామర్శించిన జానీ మాస్టర్**

కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను బుధవారం కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పరామర్శించారు. శ్రీతేజ్‌ను చూడగానే త్వరగా కోలుకుంటున్నట్లు కనిపించాడని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి తనవైపు నుంచి, సినిమా కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున అండగా ఉంటామని చెప్పారు. తనపై ఉన్న కేసు గురంచి ప్రస్తావించగా.. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఆ విషయంపై తాను మాట్లాడలేనన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం, డిసెంబర్ 26, 2024

# అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 25 :** మాజీ ప్రధాని భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన భారతరత్న, ఉత్తమ పార్లమెంటేరియన్ అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన సందర్భంగా డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరం ప్రారంభించి, అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండ విశ్వ రెడ్డి మాట్లాడుతూ మహానీయుడు, బ్రహ్మచారి మన భారతదేశానికి రాజ్యసభలో, లోకసభలో కొత్త కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ ప్రజల మన్నలను పొందిన ఉత్తమ పార్లమెంటీరియన్ గా పేరు గడించి జన సంఘ పార్టీకి,అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీకి సమన్వయకర్తగా పనిచేసే భారతీయ జనతా పార్టీ దేశంలోనే ఎదురులేని పార్టీగా తీర్చిదిద్దిన ఘనత వాజ్పేయి కి దక్కుతుందని కొనియాడారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు , దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చిన ఏకైక నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి అని తెలుపుతూ ఆయన జీవితంలో నుంచి నేటి యువత ,రేపటి తరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని చెప్పారు. వాజ్పేయి జయంతి ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించడం సంతోషదాయకం తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యారావు, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్,గోపాల్ రావు,సీతారామరాజు, మమత తదితరులు పాల్గొన్నారు

# ఇజ్జత్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్మస్ వేడుకలు

## మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్



**శేరిలింగంపల్లి (మన వెలుగు)-డిసెంబర్ 25 :** లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య, వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వ దినశుభాకాంక్ష లుతెలిపారు.యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమా, దయ, కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్భంగా వారుతెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయు డు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించా లని, కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్ధనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లింగబాబు, నాగేష్, గణేష్ యాదవ్,బ్రహ్మయ్య, సీత, కేశవ్, కృష్ణనాయక్ లు పాల్గొన్నారు.


# ఏసు ప్రభువు బోధించిన బోధనలు భావితరాలకు అందించాలి

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సీతక్క




**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 25 :** గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ దారి ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు పా. రోని మరియు ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడు తూ ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవ డం లాంటివి ప్రతి ఒక్కరూ ఆచరించాలని, శాంతి సౌభ్రా తృత్వన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుంది అని అన్నారు. మంత్రి సీతక్క, క్రిస్మస్ పర్వదినం సందర్భముగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసిన ప్రజలకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే వృద్ధురాలి మృతదేహం



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** ఉన్న ఆస్థి పాస్తులు నా అనుకున్న వాళ్లకు పంచిన వృద్ధురాలు ఆఖరికి ఘడియల్లో అందరికీ భారంగా మారింది.మృతి చెందిన ఆరు గంటలు కావస్తున్న మృతురాలి బంధువులు పట్టించుకోకపోవడంతో అనాథలా అంబులెన్స్ లోనే విగతజీవిగా పడి ఉంది.ఈ అమానవీయ ఘటన జగిత్యాల పట్టణంలో చోటుచేసుకోగా అందుకు సంబంధించిన వివరాలు. జగిత్యాల పట్టణానికి చెందిన సాదుల సత్తెమ్మ (85) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.కాగా సత్తమ్మకు వారసులు ఎవరు లేకపోవడం భర్త లక్ష్మణ్ 20 ఏళ్ల క్రితం మృతి చెందడంతో సమీప బంధువుల ఇంట్లో ఉంటుంది.ఈ క్రమంలో సత్తమ్మ తన పేరున ఉన్న ఆస్తితో పాటు సొంతింటిని మొత్తం బంధువుల కుమారులైన ఇద్దరు అన్నదమ్ములకు సమానంగా పంచింది.అయితే మంగళ వారం సత్తమ్మ మరణించడంతో తమ ఇంట్లో ఫంక్షన్ ఉందంటూ బంధువులు ఎవరు మృతదేహాన్ని తీసుకెళ్లలేదు.ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లిన బంధువులు కనీసం సత్తెమ్మ ఇచ్చిన ఇంటిలో కూడా శవాన్ని ఉంచేందుకు అంగీకరించలేదు.దీంతో సొంత ఇల్లు ఉన్న కూడా సత్తెమ్మ మృత దేహం అంబులెన్స్ లోనే ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.బుధవారం ఉదయం దూర ప్రాంతాల నుండి వచ్చే బంధువులు అంత్యక్రియలను చేయనున్నట్లుగా సమాచారం.అయితే ఈ ఘటన పై సమాచారం అందుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.



## తరోడాలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 25 :** ముధోల్ మండల్ తరోడ గ్రామం లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది గ్రామస్తులు మాట్లాడుతూ ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ ను ఆయనను మించిన దేవుడు లేడని అమిత్ షా ని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని వెంటనే దేశ ప్రజలకు అంబేద్కర్ సాక్షిగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### ::: పి. విజయ్ కుమార్‌రెడ్డి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 25 :** ముధోల్ నియోజకవర్గంలో క్రైస్తవ సోదర, సోదరీమణు లందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ జెడ్పీటీసీ పి. విజయ్ కుమార్ రెడ్డి. ప్రత్యేకంగా ఎడ్బిడ్ గ్రామంలోని క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సజావుగా సాగాలని యేసు ప్రభువును ప్రార్థించారు.ప్రేమ, సేవా తత్పరత, సమానత్వం వంటి క్రీస్తు బోధనలు యావత్ మానవజాతికి మార్గదర్శకమని విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పేద ప్రజలపై యేసు ప్రభువు దయ చూపాలని, క్రిస్మస్ పండుగ సందేశం అందరి హృదయాలను తాకాలని కోరుకున్నారు. విజయ్ కుమార్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో కలిసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినట్టు గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు సేవ చేసే తన సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా భైంసాలో బీజేపీ నివాళి

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 25 :** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి గారి 100వ జయంతి సందర్భంగా భైంసా పట్టణంలో ఘనంగా నివాళి అర్పించబడింది. ఈ కార్యక్రమం స్థానిక దారబ్జి జిన్నింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావ్ పటేల్ గారి ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని వాజ్ పేయి గారి నాయకత్వాన్ని, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన దార్శనికత, దూరదృష్టి, రాజనీతిలో పెట్టిన మార్గదర్శకత భారతదేశాన్ని అంతర్జాతీయంగా గౌరవంతో నిలిపేందుకు కీలకపాత్ర పోషించాయి.



## అటల్ బిహారి వాజ్పేయి 100వ జయంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** తానూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బీహారి వాజిపేయి 100వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ మా ట్లాడుతూ.. భారతదేశం అభివృద్ధి కోసం చేసిన సేవలు మరవలేవని, అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్డ,రవి పాండే, ముదోల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్,మండల అధ్యక్షులు యథలం చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్,లక్ష్మణ్ రెడ్డి, దేవదాస్ పటేల్,మారుతి,ఏళ్ళప్ప,ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం, డిసెంబర్ 26, 2024

# ఆదాయపన్ను పరిమితి 12 లక్షలకు పెంచాలి




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** బాసరలో ఆధ్య హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన తెలంగాణ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తామని అన్నారు. దేశంలో పాఠశాల స్థాయిలో డిటెన్షన్ విధానం అమలు చేయడాన్ని వారు వ్యతిరేకించారు. సెమిష్టర్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఈ పద్దతిలో పరీక్షలు, సిలబస్ లను పున సమీక్షించాలని కోరారు.ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యం. పర్వత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ రూపొందించి ఎంఈవో, డిప్యూటీ ఈఓ, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని కోరారు. సమగ్ర శిక్ష, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ నాయకులు పరమేశ, నాగమణి, సదయ్య, బ్రహ్మచారి, పున్న గణేష్, పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, కరుణాకర్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, జె. లక్ష్మన్, దయాల్ రామారావు, ముకుంద రావు, నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారిని దర్శించుకున్న చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం బాసరలో సోమవారం కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని ప్రతిష్టాత్మక చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యాధనంజయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం వీసీ కు బాసర ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి గర్భగుడిలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసి వేద పండితులు వేదమంత్రాలు మధ్య మహా మంగళహారతిని అందించారు.అనంతరం నూతన శేష వస్త్రం తో పాటు పూలమాల అమ్మవారి లడ్డు తీర్థ ప్రసాదాలను బహుకరించారు. వీరి వెంట కవయిత్రిగా, వ్యాసకర్తగా, విమర్శకులుగా ఆచార్య సూర్యాధనంజయ్ ప్రసిద్ధులు. అమ్మవారి దర్శనానికి వచ్చిన వీసి గారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పండితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీస్సులు అందించారు. వారితో విశ్రాంత కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది డా. ధనంజయ్ నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్. ఎస్.ఎస్ ఇంస్ట్రక్టర్ డా.రవితేజ, కవి, విమర్శకులు డా. మంత్రి శ్రీనివాస్, తదితరులున్నారు



# జైలు శిక్ష భయంతో ఆత్మహత్య

## ఆరు రోజులు చికిత్స పొందుతూ మృతి

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామానికి చెందిన గన్నేరువరం చంద్రయ్య 35 అనే వ్యక్తి జైలు శిక్ష భయంతో ఈ నెల 19న ఆత్మహత్యకు పాల్పడగా ఆరు రోజులు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి రాజరాంపల్లి గ్రామానికి చెందిన గన్నేరువరం చంద్రయ్య పై అదే గ్రామానికి చెందిన సిరిమల్ల లీలావతి 2015 లో కేసు పెట్టింది.ప్రస్తుతం ఆ కేసు ట్రయల్ కు రాగ తనకు జైలు శిక్ష పడుతుందని భయం పట్టుకుంది. తన హార్వెస్టర్ కూడా సరిగ్గా నడవక పోవడంతో ఆర్థికంగా రూ.2 లక్షలు నష్టపోయాడు. దీనికి తోడు మరో 3లక్షలు అప్పులు అయ్యాయి. కేసులో జైలు శిక్ష పడుతుందనే తీవ్రమైన మానసిక వేదనకు లోనయ్యాడు. ఈ క్రమంలోనే జీవితం పై విరక్తి చెంది ఈనెల 19న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హుటా హుటిన అతన్ని బంధువులు ఆసుపత్రికి తరలించగా ఆరు రోజులు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.




# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విప్ లక్ష్మణ్‌కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** ప్రపంచ మానవాళికి శాంతిని,కారుణను చూపిన మహనీయుడు యేసు క్రీస్తు అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల కేంద్రంలో ని చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విప్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని కారుణను పంచుతూ విశ్వమంతా శాంతిమయంను కాంక్షించిన మహెూన్నత వ్యక్తి యెుసు క్రీస్తు అని,అతను చూపిన శాంతి మార్గంలో ప్రజాలంతా కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షు డు ఒరుగల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్,నాయకులు కడారి తిరుపతి, పూసల తిరుపతి, చెట్ల కిషన్,ఢీకొండ మహేందర్, చాట్ల వియజ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్మురేపిన మ్యూచువల్ ఫండ్స్

## ఈ ఏడాది రూ.17 లక్షల కోట్లు పెరిగిన ఇండస్ట్రీ ఆస్తులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి ఈ ఏడాది గొప్ప ఉత్సాహమే లభించింది. ఈ సంవత్సరం మొదలు నవంబర్ నెలాఖరుదాకా మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలోని ఆస్తుల (ఏయూఎం) విలువ ఏకంగా రూ.17 లక్షల కోట్లపైనే పెరిగింది మరి. గత ఏడాది డిసెంబర్ 31కల్లా రూ.50.78 లక్షల కోట్లుగా ఉన్న ఆస్తులు.. గత నెలాఖరుకు ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.68 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ అసోసియేషన్ (యాంఫీ) తాజాగా తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.2.4 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. డిసెంబర్ గణాంకాలూ వస్తే ఆస్తులు మరింతగా పెరగడం ఖాయమే. ఈ క్రమంలో ఈక్విటీ ఫండ్స్‌ల్లోకి, ప్రధానంగా సిప్‌ల ద్వారా పెట్టుబడులు వచ్చే ఏడాది కూడా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ నిర్వహణలోని ఆస్తులు ఇలా పెరగడం ఇది వరుసగా 12వ సంవత్సరం కావడం విశేషం.

# ఉద్యోగులతో దురుసుగా ప్రవర్తించిన ఒకరిపై కేసు నమోదు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** ప్రభుత్వ ఉద్యోగులకపై ఒకరు దురుసుగా ప్రవర్తించడం వలన ఒకరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కిరణ్ తెలిపారు. గొల్లమడ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి గ్రామపంచాయతీ సిబ్బంది నవీన్, లావణ్య, సంతోష్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తుండగా తిరుపతి అనే వ్యక్తి వారి పనికి అడ్డం కలిగిస్తూ వారిని సర్వే చేయకుండా ఆపాడు ఇచ్చిన ఫిర్యాదులు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై, సాయికిరణ్ తెలిపారు



# ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పలువ మండలాలలో పర్యటించినట్లు పార్టీ కార్యకర్తలు ప్రకటించారు.. సోను మండలంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీటిని సరస్వతి కాలువ ద్వారా విడుదల చేశారు. నిర్మల్ పట్టణంలో నిస్సి చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు, అనంతరం లక్ష్మణ్ చంద మండలంలోని వద్యాలు నుండి రత్నాపూర్ కడ్లి వరకు బీటీ రోడ్ వరకు శంకుస్థాపన చేశారు



# అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుండి తప్పించాలి

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 : కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ నిర్మల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను పదవి నుండి తొలగించాలని కార్యకర్తలు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించారు



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నిశాంత్‌రెడ్డి

**గొల్లపెల్లి (మన వెలుగు) డిసెంబర్ 25 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని బెయేర్షెబ ప్రార్ధన మందిరంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి.అనంతరం చర్చ్ లో క్రాస్ ఏర్పాటు చేసిన కుటుంబాన్ని అభిందించి వారిని సన్మానించిన చర్చ్ సభ్యులు.తదుపరి నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగ అని వారు తెలుపుతూ అంతటి గొప్ప పండుగకు తనని ఆహ్వానించిన చర్చి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఏఎస్పి అవినాష్‌కుమార్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 25 :** భైంసా పట్టణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ముఖ్యఅతిథిగా అవినాష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు కార్య చరణాలు మానవాళికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాయని చెప్పారు. సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాస్టర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం, డిసెంబర్ 26, 2024

ఔషధ గుణాల కీరదోస.. కర్షకుల గోస తీరుస్తున్నది. ఆహార పంటగానే కాదు.. వాణిజ్య పంటగానూ విరివిగా సాగవుతున్నది. తక్కువ రోజుల్లోనే చేతికి వస్తూ.. రైతులను లాభాల బాట

పట్టిస్తున్నది. దీనికి మార్కెట్‌లో ఏడాదంతా గిరాకీ ఉంటున్నది. అదే సమయంలో మంచి ధర కూడా పలుకుతున్నది. ఒకప్పుడు వేసవికి ముందే కీరదోసను పండించేవారు. కానీ, ఇప్పుడు ఏడాదంతా సాగు చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఈ పంటను ఎక్కడైనా సాగు చేసుకోవచ్చు. అయితే, పాలీహౌజుల్లో పండిస్తే.. ఏడాదంతా మంచి దిగుబడి సాధించవచ్చు. అంతేకాకుండా, కాయలను ఆకర్షణీయమైన రంగు, నిర్దిష్ట ఆకారంలో పొందవచ్చు. దీనివల్ల మార్కెట్‌లో మంచి ధర సొంతం చేసుకోవచ్చు.

# గోస తీర్చే.. కీరదోస!



అనుకూలం : మురుగు నేలలు కాకుండా, అన్ని రకాల నేలల్లోనూ కీరదోసను సాగు చేసుకోవచ్చు. ఎర్ర గరప నేలలు అత్యంత అనుకూలం. ఉదజని సూచిక 5.5 నుంచి 6.5 శాతం ఉంటే దిగుబడి ఎక్కువగా వస్తుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య ఉండే వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

కీరదోసలో రకాలు : కీరదోసలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. వాణిజ్య సరళిలో సాగుకు ఈ మూడు రకాలూ అనుకూలమే. అయితే, పాలీహౌజ్‌లో సాగుకు 'పార్థినోకార్పిక్' రకాలు అత్యంత అనుకూలంగా ఉంటాయి. ఇందులోనూ సలిస్, అలామిర్, సన్‌కియాన్ వంటి రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉన్నది.

మడుల తయారీ : కీరదోస సాగు కోసం మొదటగా మడులను ఏర్పాటు చేసుకోవాలి. 90 సెం.మీ వెడల్పు, 40 సెం.మీ ఎత్తు ఉండేలా బెడ్లను తయారు చేసుకోవాలి. ఒక్కో బెడ్ మధ్య 50 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. ఎకరానికి కిలో నుంచి కిలోన్నర దాకా విత్తనాలు అవసరం అవుతాయి. సాగుకోసం హరిత గృహాల్లో ప్లగ్ ట్రేలలో పెంచిన 30 రోజుల వయసు కలిగిన నారును ఎంచుకోవాలి.

మొక్కలు నాటడం : వరుసల మధ్య 75 సెం.మీ. వరుసలోని మొక్కల మధ్య 45 సెం.మీ. ఎడం ఉండేలా మల్చింగ్ షీట్‌పై వేరుతోపాటు మొక్కలను నాటుకోవాలి.

సాగు పద్ధతులు : పాలీహౌజుల్లో రెండు పద్ధతుల్లో కీరదోసను సాగు చేయవచ్చు. అందులో ఒకటి వర్టికల్ కార్డాన్ పద్ధతి, రెండోది కార్డాన్ పద్ధతి.

సస్యరక్షణ : కీరదోస సాగులో ప్రధానంగా పేనుబంక కనిపిస్తుంది. ఈ పురుగులు ఆశిస్తే.. ఆకులు ముడుచుకొని పోతాయి. ఆకుల మీద తేనెలాంటి పదార్థం విసర్జించడం వల్ల మసి ఏర్పడుతుంది. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 1 గ్రా. ఎసిఫేట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. అదేవిధంగా తామరపురుగు ఆశిస్తే.. ఇవి ఆకులపై రసాన్ని పీల్చి ఆకుల ఆకారాన్ని మార్చేస్తాయి. దీని నివారణకు లీటర్ నీటిలో 0.3 మి.లీ. స్పైనోసాడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. కొన్నిచోట్ల ఎర్రనల్లి పురుగులు ఆశించి, ఆకుల రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల ఆకులు పాలిపోతాయి. ఆకుల అడుగు భాగాన ఎర్రటి బూజుతో





నిండిన పురుగుల గుంపులను నివారించేందుకు.. లీటర్ నీటిలో 3 మి.లీ. డైకోఫాల్ కలిపి పిచికారీ చేయాలి. వారం వ్యవధిలో లీటర్ నీటికి 1 మి.లీ. ప్రాపర్గైట్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

తెగుళ్లు : కీరదోస తోటల్లో ఎక్కువగా సెర్కొస్పొరా ఆకుమచ్చ తెగుళ్లు వస్తాయి. దీనివల్ల ఆకుల మీద చిన్న గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటర్ నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు సోకడం వల్ల ఆకుల అడుగు భాగాన బూడిద రంగు మచ్చలు ఏర్పడతాయి. అవి క్రమేణా ఆకుల పైభాగానికి చేరుతాయి. తర్వాత ఆకులు ఎండిపోతాయి. దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు వల్ల ఆకులు ముడుచుకుని వంకరలు తిరుగుతాయి. తీగలు కురుచగా గిడసబారి, మొక్కల ఎదుగుదల లోపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల్లో పూత, కాయ ఏర్పడదు. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 2 మి.లీ. ఫ్రిపోనిల్ లేదా 2 మి.లీ. మెటాసిస్టాక్స్ కలిపి పిచికారీ చేయాలి.

దిగుబడి : మొక్కలు నాటిన 45 నుంచి 65 రోజుల్లో పంట కోతకు వస్తుంది. లేత ఆకుపచ్చగా ఉన్న కాయలను మాత్రమే కోయాలి. ఊర బెట్టడానికి వాడే కీరదోసలను 5 సెం.మీ కన్నా తక్కువ పొడవు ఉన్నప్పుడే కోసుకోవాలి. ముక్కలకు వాడే కీరదోస 4 సెం.మీ. కన్నా తక్కువ పొడవు ఉండేలా చూసుకోవాలి. ఒక మొక్కకు సరాసరి 8 కిలోల దిగుబడి వస్తుంది. ఇలా పాలీహౌజ్‌లో హైబ్రీడ్ రకాలను సాగు చేస్తూ ఎకరానికి 30 టన్నుల దిగుబడి పొందవచ్చు.


వర్టికల్ కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ప్రతి బెడ్‌పైనా రెండు వరుసల్లో మొక్కలు పెంచాలి. మొక్కలు నిటారుగా మడిపైన 10 అడుగుల ఎత్తులో సమాంతరంగా కట్టిన తీగ వరకూ పెరగనివ్వాలి. తీగకు తాకిన వెంటనే మొక్క తల భాగాన్ని తుంచేయాలి.

కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ఎదిగే మొక్కల కొనభాగం తీగను తాకి.. 1-2 ఆకులు వచ్చిన తర్వాత కొనభాగాన్ని తుంచేయాలి. దానికింద నుంచి వచ్చిన రెండు పక్క కొమ్మలను కిందికి పాకించాలి. ఈ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల దిగుబడులు పెరుగుతాయి.

డ్రిప్ పైపులు : కీరదోస సాగులో నీటి యాజమాన్యాన్ని తప్పకుండా పాటించాలి. ఇందుకోసం 16 ఎం.ఎం వ్యాసం ఉండి, ప్రతి 45 సెం.మీ వద్ద గంటకు రెండు నుంచి నాలుగు లీటర్ల దాకా నీటి చుక్కలను విడుదల చేసే ఇన్‌లైన్ డ్రిప్ పైపులను ఎంచుకోవాలి. వీటిని మడి మధ్యభాగంలో పరుచుకోవాలి. 1.2 మీ వెడల్పు, 35 నుంచి 100 మైక్రాన్ల మందం ఉన్న పాలిథిన్ మల్చింగ్ షీట్లను మడులపై కప్పాలి. మల్చింగ్ షీట్‌పై 75%ి%45 సెం.మీ ఎడంలో 5 సెం.మీ వ్యాసంలో రంధ్రాలు చేయాలి.

## కోళ్లలో.. ఫౌల్ టైఫాయిడ్

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి.. ఫౌల్ టైఫాయిడ్. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణాతోపాటు దాణా పాత్రలు కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. పెద్ద పక్షుల్లో లక్షణాలు కనిపించకపోయినప్పటికీ, వ్యాధి వ్యాప్తికి కారణం అవుతాయి. పక్షుల శరీరంలోకి చేరిన బ్యాక్టీరియా.. 'ఎండోటాక్సిన్' అనే విషపదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది ఎర్రరక్తకణాల మీద ప్రభావం చూపుతుంది. ఫలితంగా కోళ్లలో రక్తహీనత వచ్చి, వాటి బరువు తగ్గుతుంది. గుడ్ల ఉత్పత్తి పైనా ప్రభావం పడుతుంది.



లక్షణాలు : పక్షుల్లో ఈ వ్యాధి తీవ్రత దశలవారీగా ఉంటుంది. కొన్ని పక్షులు ఎలాంటి లక్షణాలు లేకుండానే చనిపోతుంటాయి. ఎక్కువగా 'పుల్లోరం' లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధికి గురైన కోళ్లు బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. చనిపోయిన కోళ్ల కాలేయం, గుండె కండరాలలో నెక్రోసిస్ (ఎముకలు, శరీర భాగాలు చచ్చుబడి పోవడం) లక్షణాలు గమనించవచ్చు. గుండె చుట్టూ ఫైబ్రస్ పొర అతుక్కుని ఉంటుంది.

చికిత్స : వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి.. దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.

## రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం..





ఎ రొయ్యలను చాలామంది ఇష్టంగా తింటూంటారు. రొయ్యలతో కూర వండుకోవడమే కాకుండా ఫ్రై, బిర్యానీ.. ఇలా చాలా వంటకాలు తయారు చేస్తారు. చాలా రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్నిస్తాయి. రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చునంటున్నారు నిపుణులు. చాలా ప్రాంతాల్లో కృత్రిమ చెరువులు తవ్వి రొయ్యలను పెంచుతూ లాభాలను గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రొయ్యల పెంపకం ఎలా చేపట్టాలి..? అధిక ఆదాయం రావాలంటే ఏం చేయాలి..? అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### చెరువుల నాణ్యత

రొయ్యల పెంపకంలో చెరువుల నాణ్యత చాలా ప్రాధాన్యం ఉంటుంది. చెరువు మురుగునీరు, ఇన్లెట్‌తో ఉండాలి. పెంచుకోవాలనుకున్న రొయ్యలు నాణ్యత ఉండేలా చూసుకోవాలి. రొయ్యలు తినడానికి ఆల్గే, క్రిమి లార్వా అందిస్తుండాలి. కొత్తగా తవ్విన చెరువులతో తొలి సంవత్సరం అధిక ఆదాయం రాదు. అంతమాత్రానా నిరుత్సాహానికి గురవ్వొద్దు. చెరువు నీళ్లు రసాయనాలు, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా చూసుకోవాలి. చెరువులో చేపలు, ఇతర ఉభయచరాలు లేకుండా జాగ్రత్తపడాలి. నీటి పీహెచ్ బ్యాలెన్స్ 10 కంటే తక్కువగా ఉండేలా గమనించాలి. నీటిలో రోజంతా నడిచేలా ఎరేటర్ జోడించాలి.

### ఈ ఆహారాలు ఇవ్వాలి..

రోజుకు రెండుసార్లు రొయ్యలకు తిండి వేయాలి. 38 శాతం ప్రొటీన్ కలిగిన గుళికలు, ఆల్గే, క్రిమి లార్వా, పాచిని రొయ్యలు తింటాయి. ఆహారం ఎంత ఎక్కువగా వేస్తే అంత బాగా రొయ్యలు వృద్ధిచెందుతాయి. చెరువు నీటిని ఎప్పటికప్పుడు మారుస్తుండాలి.

### రొయ్యల రకాలు..

ప్రస్తుతం 300 జాతుల రొయ్యలు మార్కెట్లో ఉన్నాయి. పింక్, తెలుపు, గోధుమ, ఎరుపు రంగులుగా వీటిని వర్గీకరించారు. గులాబీ రంగుల జాతిని సీ ఫుడ్ కౌంటర్ వెనుక చూస్తారు. పచ్చిగా ఉన్నప్పుడు గులాబీ రంగులో ఉంటాయి. గులాబీ రంగులో ఎక్కువ రుచి ఉంటుంది. వాటిల్లో ఎక్కువ అయోడిన్ ఉంటుంది.